# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# బానిసగా ఉన్న యోసేపును దేవుడు ఆశీర్వదించుట



**వ్రాసిన వారు**: Edward Hughes
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**వివరించిన వారు**: M. Maillot; Lazarus
**దత్తత చేసుకున్న వారు**: M. Maillot; Sarah S.

**కథ** 8 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**

**తెలుగు** Telugu

యోసేపు తాను చేయని నేరానికి చెరసాలలో వేయబడ్డాడు. చెరసాలలో కూడా యోసేపు, దేవునికి విధేయత చూపించాడు. చెరసాల అధిపతి యోసేపు నమ్మకత్వమును చూసి ఆ చెరసాల పని అంతటిని యోసేపు చేతికప్పగించాడు. దేవుడు యోసేపుకు తోడుగా ఉన్నాడు గనుక ఆ చెరసాల అందరికి ఒక మంచి స్థలంగా మారింది.



1

రాజు యెడల తప్పుచేసినందుకు రాజుగారి పానదాయకుడు మరియు వంటవాడు చెరసాలలో వేయబడ్డారు.



2


ఒకరోజున మీరెందుకు విచారముగా ఉన్నారని యోసేపు వారిద్దరిని అడిగాడు. తమకు వచ్చిన కలల భావమును ఎవరూ చెప్పలేకపోతున్నారని వారు యోసేపుతో చెప్పారు.
3
యోసేపు వారితో మీకలలను నాతో చెప్పండి “దేవుడు మీకలల భావమును చెప్పగలడు” అని అన్నాడు. వారు తమ కలలను యోసేపుకు వివరించారు.
4
యోసేపు, ఫరో రాజుగారి పానదాయకునితో ఫరో మూడు దినములలో నీకు మరలా ఉద్యోగమును యిస్తాడు. “నీకు క్షేమము కలిగినప్పుడు ఫరోతో నన్నుగూర్చి మాట్లాడి ఈచెరసాలనుండి నన్ను విడిపించుము” అని అన్నాడు.
5
యోసేపు రాజుగారి వంటవానితో “మూడుదినములలో” నీవు చంపబడతావు అని చెప్పాడు. ఈ రెండు కలల విషయంలో యోసేపు చెప్పినట్లే జరిగింది.
6
కాని పానదాయకుడు యోసేపును మరచిపోయాడు. ఒక రోజున ఫరో కలను కని కలవరపడ్డాడు. అతని కలకు ఎవరుకూడా అర్థం చెప్పలేకపోయారు.
అప్పుడు పానదాయకుడు చెరసాలలో ఉన్న యోసేపును జ్ఞాపకము చేసుకొని రాజుగారికి యోసేపు గురించి చెప్పాడు.
7
రాజు వెంటనే యోసేపును పిలిపించాడు. యోసేపు, ఫరోతో “దేవుడు తాను చేయబోవునది మీకు కలద్వారా తెలియజేసెను”. మొదటి ఏడు సంవత్సరములు సమృద్ధిగా పండును, తరువాత ఏడు సంవత్సరములు భయంకరమైన కరవు సంభవించును అని రాజుయొక్క కల భావమును చెప్పాడు.
8


రాబోవు ఏడు సంవత్సరములు
ధాన్యమును విస్తారముగా నిల్వచేయుము
లేని యెడల ప్రజలు కరవుతో చనిపోతారు
అని యోసేపు ఫరోకు సలహా ఇచ్చాడు.
ఫరో యోసేపుతో ఆ
పని చేయుటకు నీవు
మాత్రమే సమర్థుడవు.
ఐగుప్తు దేశమంతటిపై
నిన్ను అధిపతిగా
నియమిస్తున్నాను
అని అన్నాడు.
9


ఏడు సంవత్సరములు పంట విస్తారముగా పండింది. ఆ తరువాత
భయంకరమైన ఏడు సంవత్సరముల కరవు కాలం ప్రారంభమయింది.
ఐగుప్తులో తప్ప అన్నిచోట్లా కరవు ఎక్కువగా ఉంది.
10


యోసేపు తెలివిగా ధాన్యాన్ని ఐగుప్తు దేశమంతటా విస్తారంగా నిల్వ చేశాడు.
కనానులో కరవు ఎక్కువగా ఉన్నందును యాకోబు కుటుంబమునకు
ధాన్యము లేకపోయింది.
11


సమస్త దేశముల ప్రజలు ధాన్యము కొనుటకు ఐగుప్తుకు వచ్చారు.
యాకోబు తన కుమారులతో “మనము బ్రదుకునట్లు మీరును
వెళ్ళి ధాన్యమును కొనుడి, లేనియెడల మనము
కరవు చేత చనిపోతాము” అని
అన్నాడు. అప్పుడు
వారు ధాన్యము
కొనుటకు
బయలుదేరారు.
12


యాకోబు కుమారులు ఐగుప్తు దేశమంతటికి
అధిపతియైన యోసేపు ముందు సాష్టాంగపడ్డారు.
వారు తమ తమ్ముడైన యోసేపును గుర్తు పట్టలేదు.
యోసేపు తన అన్నలను గుర్తుపట్టి తన కలను
జ్ఞాపకంచేసుకొన్నాడు. తన సహోదరులకంటే
దేవుడు యోసేపును ఎక్కువగా హెచ్చించాడు.
13


యోసేపు వారితో కఠినముగా మాట్లాడి షిమ్యోనును
చెరసాలలో బంధించాడు. మీరు ఆహారమును తీసికొనివెళ్ళి
మరలా తిరిగి వచ్చునప్పుడు మీతమ్ముడిని
తీసుకొనిరండి. అప్పుడు మాత్రమే మీరు
వేగుల వారు కారని నేను
తెలుసుకొంటాను
అని అన్నాడు.
14


అప్పుడువారు తమ తమ్ముడైన
యోసేపును బానిసగా అమ్మినందుకు
దేవుడు వారిని శిక్షిస్తున్నాడని వారు
గ్రహించారు.
15


“తమ తమ ధాన్యపు సంచులలో డబ్బులు ఉండడం” వారు
గమనించి యాకోబు కుమారులు ఎంతో కలత చెందారు.
బెన్యామీను మీతో ఉంటేనే గాని మీరు మరలా
నావద్దకు రాకూడదు అని ఐగుప్తు దేశపు అధిపతి
(యోసేపు) తమతో చెప్పిన విషయాన్ని వారు
తమ తండ్రియైన యాకోబుతో చెప్పారు.
16


కాని తన చిన్న కుమారుడైన
బెన్యామీను వారితో పంపుటకు యాకోబు
అంగీకరించలేదు. వారు తెచ్చిన ధాన్యము
అయిపోయిన తరువాత బెన్యామీనుతో కలిసి
ధాన్యము కొనుటకు ఐగుప్తునకు వెళ్ళిరి.
17


యోసేపు తన తమ్ముడైన బెన్యామీనును చూచినప్పుడు గొప్పవిందు
చేయించాడు. ఆ విందుకు తన సహోదరులను కూడా ఆహ్వానించాడు.
యోసేపు తన సహోదరులతో “మీ తండ్రి యింకను బ్రతికియున్నాడా?”
అని అడిగాడు. బహుశా యోసేపు తన కుటుంబమంతటిని ఒక చోట
కూర్చాలనుకొని ఉండవచ్చు.
18


తాము చేసిన తప్పుల విషయమై తన సహోదరులు
పశ్చాత్తాప పడాలని యోసేపు తన మనస్సులో
అనుకొనిఉంటాడు. విందు ముగించిన తరువాత
“మీరు నాదగ్గర దొంగతనం చేశారు.
అందుకు శిక్షగా మీ చిన్నతమ్ముడు
బెన్యామీనును బానిసగా
బంధిస్తాను.” బెన్యామీనుకు
బదులుగా నన్ను శిక్షించండి
అని యూదా కన్నీటితో
వేడుకున్నాడు. తనను బానిసగా
అమ్మాలని తన సహోదరులకు
సూచించిన యూదాలోని నిజమైన
పశ్చాత్తాపాన్ని యోసేపు చూశాడు.
19


ఇక యోసేపు తనను తాను
ఏమాత్రం నియంత్రించుకోలేక
అక్కడ ఉన్న ఐగుప్తీయులందరిని
వెళ్ళమని
ఆదేశించాడు.
20













బానిసగా ఉన్న యోసేపును దేవుడు ఆశీర్వదించుట

ఈ కథను మనము బైబిలులో

ఆదికాండము **39-45** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!